క్లుప్తంగా

ఆదుకునేవారు లేరయ్యా?



వ్యాపారులను పలకరిస్తున్న రాష్ట్ర కార్యదర్శి సత్యనారాయణరెడ్డి

పెళ్లకూరు: చిరు వ్యాపారుల బాగోగులు పట్టించుకునేవారే లేరయ్యా అంటూ వారు తమగోడును వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి ముందు వెల్లబోసుకున్నారు. ఆయన మంగళవారం పెళ్లకూరు ఫ్లై ఓవర్ కింద కూరగాయలు, నిత్యవసర సరుకులు విక్రయిస్తున్న వారిని ఆప్యాయంగా పలకరించారు. వారు మాట్లాడుతూ వేర్వేరు ప్రాంతాల నుంచి బతుకు తెరువు కోసం రోజుకో ఊరు చొప్పున తిరుగుతూ వ్యాపారం చేసుకుంటున్నట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వంలో తమ బతుకులు దుర్భరంగా మారిపోయాయని, ఆదుకునేవారు కరువైపోయారని ఆవేదన వ్యక్తం చేశారు.

బాలిక అదృశ్యంపై కేసు

పెళ్లకూరు: మండలంలోని బంగారంపేట గ్రామానికి చెందిన 14 ఏళ్ల బాలిక ఈ నెల 28న అదృశ్యమైనట్లు కుటుంబసభ్యులు మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. 14 యేళ్ల బాలిక తెలుపు రంగు పంజాబీ డ్రస్ వేసుకున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు స్థానిక ఎస్‌ఐ నాగరాజు కేసు నమోదు చేసి బాలిక ఆచూకీ కోసం గాలిస్తున్నారు.

బై బై గణేశా..!



నిమజ్జనానికి బయల్దేరిన గణేశుడు

చిల్లకూరు: వినాయక చవితి సందర్భంగా గూడూరు, చిల్లకూరు మండలాల్లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలను ఏడవ రోజు కమిటీ సభ్యులు నిమజ్జనానికి తరలించారు. వాకాడు, కోట మండలాల్లోని బీచ్‌లలో ఈ నిమజ్జనోత్సవం కోలాహలంగా సాగింది.

నలుగురు ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపిక

కోట: మండలంలో విద్యారంగానికి విశేష సేవలందించిన నలుగురిని ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేసినట్లు ఎంఈఓ శిరీష మంగళవారం తెలిపారు. ఎ.సుజాత (చెందోడు), ఎ.వినీత (జరుగుమల్లి), సీహెచ్ దైవకృప (కొత్తపాళెం), పి.గీత (గూడలి)ని ఈ నెల 5న ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సన్మానిస్తామన్నారు.

కానిస్టేబుళ్లకు రివార్డులు

చిల్లకూరు: విధుల్లో ప్రతిభ చాటిన ఇద్దరు కానిస్టేబుళ్లకు మంగళవారం రివార్డులు అందించారు. గూడూరురూరల్ పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ విష్ణు, రూరల్ స్టేషన్‌కు చెందిన కానిస్టేబుల్ శ్రీనివాసులుకు రూరల్ సీఐ కిషోర్‌బాబు చేతుల మీదుగా నగదు రివార్డును అందజేశారు. ఆయన వెంట రూరల్ ఎస్‌ఐ మనోజ్ కుమార్ ఉన్నారు.

ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు

చిట్టమూరు: మండల పరిధిలోని మల్లాం గ్రామంలోని వల్లీదేవసేన సమేత సుబ్రమణ్యేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం రాత్రి మయూర ఆగమ శాస్త్ర ప్రకారం బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఆలయ అర్చకులు మూలంరాజు భానుప్రకాష్ శర్మ విఘ్నేశ్వర పూజతో ఉత్సవాలకు అంకురార్పణ గావించారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం ధ్వజారోహణ కార్యక్రమం నిర్వహించనున్నారు.

పటిష్ట బందోబస్తు

సుబ్రమణ్యేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు గూడూరు డీఎస్పీ గీతాకుమారి పేర్కొన్నారు. ఆమె మంగళవారం ఆలయాన్ని సందర్శించారు. బ్రహ్మోత్సవ ఏర్పాట్లను పరిశీలించారు. ఎస్‌ఐ చిన్నబలరామయ్య, పాల్గొన్నారు.

త్రుటిలో తప్పిన ప్రమాదం



కలువాయి(సైదాపురం): పర్యాటక కేంద్రమైన సోమశిలకు వెళ్లే రహదారిపై మంగళవారం త్రుటిలో పెను ప్రమాదం తప్పింది. మండలంలోని రాజుపాళెం, పరమానంద ఆశ్రయం వద్ద ఆత్మకూరు డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు కూలి ఉన్న వంతెన వద్ద వాలిపోయింది. దీంతో ప్రయాణికులు అరుపులు, కేకలతో బస్సులో నుంచి దిగేసి ఊపిరి పీల్చుకున్నారు.

చికెన్ ధరలు 03-09-2025

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్ ధరలు

బ్రాయిలర్ లైవ్	:	118
లేయర్ లైవ్	:	123
బ్రాయిలర్ చికెన్	:	216
బ్రాయిలర్ స్కిన్ లెస్	:	240
లేయర్ చికెన్	:	210

దక్కిలి: వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



రాపూరు: వైఎస్సార్‌కు నివాళులర్పిస్తున్న నాయకులు



వెంకటగిరి: నివాళులర్పిస్తున్న రామ్‌కుమార్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ శ్రేణులు



నాయుడుపేట : అన్నదానం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే సంజీవయ్య





కలువాయి: వైఎస్సార్‌కు నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలు



గూడూరు: నెల్లటూరులో వైఎస్సార్‌కు నివాళులర్పిస్తున్న నాయకులు



సైదాపురం: వృద్ధులకు పండ్లు పంపిణీ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలు

మహానేతకు ఘన నివాళి

నాయుడుపేటటౌన్: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి దేశ చరిత్రలో ఏ ముఖ్యమంత్రీ చేయలేని విధంగా సంక్షేమ పథకాలను అమలు చేసి ప్రజల గుండెల్లో కొలువై ఉన్నాడని సూళ్లూరుపేట మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య కొనియాడారు. కిలివేటి సారథ్యంలో మున్సిపల్ చైర్ పర్సన్ కటకం దీపికతో పాటు పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు తంబిరెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి తదితర నాయకులతో కలసి పాత బస్టాండ్ వద్ద వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం వైఎస్సార్ విగ్రహం వద్ద, ప్రభుత్వ వైద్యశాల వద్ద అన్నదాన కార్యక్రమాలను మాజీ ఎమ్మెల్యే ప్రారంభించారు.

కోట: కోట క్రాస్ రోడ్డులోని వైఎస్సార్ విగ్రహానికి మండల కన్వీనర్ పలగాటి సంపత్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఊనుగుంటపాళెం, గూడలి, కర్లపూడి, ఉత్తమ నెల్లూరు, కొత్తపాళెంలోని వైఎస్సార్ విగ్రహాలకు నాయకులు ఘనంగా నివాళులర్పించారు.

చిట్టమూరు: మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు సన్నారెడ్డి శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో కొత్తగుంటలోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. చిట్టమూరు గ్రామంలో వైఎస్సార్ సీపీ బీసీ సెల్ కార్యదర్శి బీవీ రమణయ్య నివాసం వద్ద వైఎస్సార్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నాయకులు మాట్లాడారు.

వాకాడు: వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఏనుగు సుధాకర్ నాయుడు ఆధ్వర్యంలో స్థానిక అశోక్ స్తంభం కూడలి వద్ద వైఎస్సార్ విగ్రహానికి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

తడ: వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఆర్ముగం ఆధ్వర్యంలో బీఎల్ పాడు గ్రామం వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తడ ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు.

పెళ్లకూరు: మండల కేంద్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి, ఎంపీపీ పోలంరెడ్డి శేఖర్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు నన్నం ప్రిస్కిల్లా, పార్టీ మండల కన్వీనర్ ఒబ్బు వెంకటరత్నం పలువురు నాయకులతో కలిసి వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

దక్కిలి: మండల కేంద్రంలో వెంకటగిరి రాజా వంశస్తుడు డాక్టర్ వీబీ సాయికృష్ణ యాచేంద్ర, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ చింతల శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

వెంకటగిరి : దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసి సంక్షేమ ప్రధాతగా ప్రజల గుండెల్లో చిరస్మరణీయంగా నిలిచిపోయారని వైఎస్సార్ సీపీ వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. పట్టణంలోని నేదురుమల్లి నివాసంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

సైదాపురం: మండల కేంద్రంలో పార్టీ కన్వీనర్ మన్నారప్ప రవికుమార్ యాదవ్ ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వృద్ధులకు పండ్లను పంపిణీ చేశారు.

కలువాయి: మండల కన్వీనర్ ఎం కృష్ణారెడ్డి, జెడ్పీటీసీ సభ్యులు అని ల్‌కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. పేదలకు అన్నదానం చేశారు.



కలువాయి: రక్తదానం చేస్తున్న వైఎస్సార్ అభిమానులు



సూళ్లూరుపేట : నివాళులర్పిస్తున్న మండల పార్టీ అధ్యక్షులు అల్లూరు అనిల్‌కుమార్‌రెడ్డి, నాయకులు









పెళ్లకూరు: వైఎస్సార్‌కు నివాళులర్పిస్తున్న నాయకులు, **ఓజిలి:** పాదర్తి హరినాథ రెడ్డి ఆధ్వర్యంలో నివాళులర్పిస్తున్న నాయకులు, **గూడూరు:** నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు, **బాలాయపల్లి:** వైఎస్సార్‌కు నివాళులర్పిస్తున్న వెందోటి కార్తీక్‌రెడ్డి



తడ: బీఎల్‌పాడులో నివాళులర్పిస్తున్న నాయకులు



చిట్టమూరు: వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నేతలు



కోట : క్రాస్‌రోడ్డు వద్ద వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు



వాకాడు: వైఎస్సార్ విగ్రహం వద్ద మాట్లాడుతున్న నేతలు

ప్రభుత్వ రంగ సంస్థలు నిర్వీర్యం



మాట్లాడుతున్న జిల్లా కార్యదర్శి కే రాధాకృష్ణ

సూళ్లూరుపేట: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చాపకింద నీరులా ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తున్నాయని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కే రాధాకృష్ణ అన్నారు. పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో మంగళవారం ఏఐటీయూసీ నియోజకవర్గ సమితి సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్‌కు అప్పగించి పెట్టుబడీ విధానాన్ని ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి సీహెచ్ సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ ఇక్కడ రైతులనుంచి భూములు తీసుకుని అనుభవిస్తూ స్థానిక యువతకు ఉపాధి కల్పించడం లేదన్నారు. దీనిపై ప్రజా ప్రతినిధులు గొంతెత్తాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ ప్రతినిధులు కే శ్రీనివాసులు, రమణయ్య, ఇలప నాగేంద్రబాబు, వెంటకృష్ణయ్య, కుమార్, నాగరాజు, సురేష్, మునస్వామి, బాలు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రపతి అవార్డు గ్రహీతకు సన్మానం

వెంకటగిరి రూరల్: చేనేతతో అబ్బుర పరచి రాష్ట్రపతి అవార్డు పొందిన పట్టణానికి చెందిన లక్కా శ్రీనివాసులను పద్మశాలి ఉద్యోగుల సంక్షేమ సంఘం కమిటీ సభ్యులు పట్టణంలోని ఎస్‌బీఐ న్ కళాశాలలో మంగళవారం ఘనంగా సన్మానించారు. ఇటీవల నీట్ పరీక్షల్లో మెరిట్ ర్యాంకు సాధించిన ఎంబీబీఎస్ సీట్‌కు అర్హత సాధించిన ఆలూరు వెంకట సంధ్యను సత్కరించారు.





లక్కా శ్రీనివాసులు, మెడికల్ విద్యార్థిని సంధ్యను సన్మానిస్తున్న పద్మశాలీ కమిటీ సభ్యులు

పార్టీ బలోపేతానికి కృషి చేయండి



మున్సిపల్ కౌన్సిలర్లతో సమీక్షిస్తున్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

వెంకటగిరి రూరల్: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం ప్రతి ఒక్కరూ కృషిచేయాలని ఆ పార్టీ వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి సూచించారు. పట్టణంలోని నేదురుమల్లి నివాసంలో ఉన్న ఎన్‌జేఆర్ భవనంలో మంగళవారం మున్సిపల్ చైర్‌పర్సన్ నక్కా భానుప్రియతోపాటు మున్సిపల్ కౌన్సిలర్లు, వైఎస్సార్ సీపీ నాయకులతో ఆయన సమావేశం నిర్వహించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి చేస్తున్న అరాచకాలను ప్రజలకు తెలియజేస్తూ, వారికి చేరువలో ఉండాలని ప్రజాప్రతినిధులకు, నాయకులకు సూచించారు.

సమస్యలపై పోరాటం చేయండి

వెంకటగిరి(సైదాపురం): నూతనంగా నియమితులైన మండల పార్టీ నాయకులందరూ ప్రజా సమస్యలపై పోరాడాలని నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి సూచించారు. పట్టణంలోని నేదురుమల్లి నివాసంలోని ఎన్‌జేఆర్ భవనంలో మంగళవారం వెంకటగిరి పట్టణ, రూరల్, బాలాయపల్లి, డక్కిలి మండల నూతన కమిటీ సభ్యులు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఆయన మాట్లాడుతూ, పార్టీ కోసం కష్టపడే వారికి రానున్న రోజుల్లో మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు.

కష్టపడేవారికి సముచిత స్థానం

నాయుడుపేటటౌన్ : వైఎస్సార్‌సీపీలో కష్టపడి పనిచేసే వారికి సముచిత స్థానం ఉంటుందని మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య పేర్కొన్నారు. నెల్లూరు జిల్లా క్రిస్టియన్ మైనారిటీ విభాగ కమిటీలో నాయుడుపేట పట్టణానికి చెందిన కే జ్ఞానానందం, జిల్లా కార్యదర్శిగా, జిల్లా కార్యవర్గ సభ్యులుగా బల్లి బెన్‌హర్ జయప్రకాష్, కూరపాటి ప్రవీణ్ కుమార్ నియమితులయ్యారు. వారిని నాయుడుపేటలోని పార్టీ కార్యాలయంలో సంజీవయ్య సత్కరించారు. క్రిస్టియన్ మైనారిటీ విభాగ జిల్లా అధ్యక్షులు భవాన్ అనుదీప్, కేఎంపీ కళాచంద్ర పాల్గొన్నారు.

చీడ పీడలను గుర్తించాలి

కలువాయి(సైదాపురం): మండలంలోని కుల్లూరు రైతు సేవా కేంద్రంలో మంగళవారం జిల్లా వనరుల కేంద్రం ఏఓ గీతా కుమారి ఆధ్వర్యంలో రైతులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులకు అధిక యూరియా వాడకం వలన వచ్చే నష్టాలను మరియు వరిలో వచ్చే చీడపీడలు, యాజమాన్య పద్ధతులను రైతులకు వివరించారు.

భక్తి శ్రద్ధలతో హోమం

చిల్లకూరు: గూడూరు పట్టణంలోని ముత్యాలపేట ప్రాంతంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద మంగళవారం భక్తి శ్రద్ధలతో లక్ష్మీ గణపతి హోమం నిర్వహించారు. వినాయక చవితి సందర్భంగా గత ఏడు రోజులుగా నిర్వహిస్తున్న పూజా కార్యక్రమాల్లో భాగంగా లక్ష్మీ గణపతి పూజా కార్యక్రమం చేపట్టారు. అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యారు.

టిప్పర్ ఢీ : యువకుడి మృతి

పెళ్లకూరు: యువకుడిపై టిప్పర్ దూసుకెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన మండలంలో మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు మోదుగులపాళెం దళితకాలనీకి చెందిన నవీన్, అనిత దంపతుల కుమారుడు దువ్వూరు చెర్రీ(20) నాయుడుపేటలో నిత్యావసర సరుకులు కొనుగోలు చేసి తిరిగి స్వగ్రామానికి బయల్దేరాడు. తాళ్వాయిపాడు నుంచి సర్వీసు రోడ్డులో వెళుతున్న చెర్రీని అదే మార్గంలో టిప్పర్ లారీ వెనుక నుంచి ఢీకొట్టి పైనుంచి దూసుకెళ్లింది. దీంతో చెర్రీ అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నాయుడుపేట ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

మొక్కలు నాటిన గ్రామస్తులు

చిట్టమూరు: మండల పరిధిలోని ఆరూరు గ్రామంలో దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతిని పురస్కరించుకుని గ్రామస్తులు మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ముందుగా మిట్ట దళితవాడలో వైఎస్సార్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.



మొక్కలు నాటుతున్న గ్రామస్తులు

ఐసీడీఎస్‌కు చిన్నారి అప్పగింత



చిన్నారిని ఐసీడీఎస్ సిబ్బందికి అప్పగిస్తున్న పోలీసులు

చిల్లకూరు: తప్పిపోయి వచ్చిన చిన్నారిని ఐసీడీఎస్ అధికారులకు అప్పగించిన సంఘటన చిల్లకూరులో మంగళవారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు నెల్లూరు జిల్లా మనుబోలు మండలం కాగితాలపూరుకు చెందిన కత్తి జ్ఞానయ్య కుటుంబం తూర్పు కనుపూరు ప్రాంతంలో వేరుశెనగ పంట వద్ద కాపాలా ఉండేందుకు వచ్చింది. ఈ క్రమంలో అతని పదేళ్ల కుమార్తె జ్ఞానమ్మ ఆడుకుంటూ చింతవరం వద్దకు చేరుకుంది. ఆ గ్రామస్తులు చిన్నారిని గుర్తించి పోలీసులకు అప్పగించారు. వారు ఐసీడీఎస్ సూపర్ వైజర్ క్రిష్ణమ్మకు అప్పగించారు. ఆమె చిన్నారిని తల్లిదండ్రులకు అప్పగించారు.

ఘనంగా రాధా జయంతి వేడుకలు



భజన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న సుఖ్‌దేవ్ ప్రభు

సూళ్లూరుపేట : శ్రీకృష్ణ జన్మాష్టమి, రాధా జయంతి వేడుకలను పురస్కరించుకుని ఇస్కాన్ టెంపుల్ ఆధ్వర్యంలో పట్టణంలోని శ్రీనగర్‌కాలనీలో యశోద రెసిడెన్సీలో సోమవారం రాత్రి రాధాకృష్ణులకు పుష్పాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు. నెల్లూరు ఇస్కాన్ టెంపుల్ ఇన్‌ఛార్జి సుఖ్‌దేవ్ ప్రభు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి భజన కార్యక్రమాన్ని నిర్వహించారు.